చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న మాజీ ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ

కొత్తపేటలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్త

కొత్తగూడలో పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్ పద్మావతి

కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలను వేస్తున్న దృశ్యం

పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

పల్స్ పోలియో శిబిరానికి చక్కని స్పందన

బడంగ్‌పేట్, మార్చి 3: ఐదేండ్ల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని మేయర్ చిగిరింత పారిజాతనర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం మహేశ్వరం, తుక్కుగూడ, మీర్‌పేట్, జల్‌పల్లిలో పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 10వ డివిజన్ ఇందిరానగర్‌కాలనీలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో మేయర్ చిగిరింత పారిజాత ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో జ్యోతిరెడ్డి, ఆనంద్‌రెడ్డి, కుల్లా జంపయ్య, ఎల్లేశ్, శివారెడ్డి, సాధిక్ ఉన్నారు.

పల్స్ పోలియోకు విశేష స్పందన

చాదర్‌ఘాట్, మార్చి 3: పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ఐదేండ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు విధిగా వేయాలని మాజీ ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ అన్నారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకుని చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. కార్యక్రమంలో మలక్‌పేట బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి ఆజంఅలీ, ప్రధాన కార్యదర్శి లాయక్ అలీ తదితరలు పాల్గొన్నారు.

మలక్‌పేటలో..

మలక్‌పేట: మూసారాంబాగ్ కార్పొరేటర్ బి.భాగ్యలక్ష్మి శాలివాహననగర్ పట్టణ ఆరోగ్యకేంద్రంలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో శాలివాహననగర్ పట్టణ ఆరోగ్యకేంద్రం వైద్యుడు డాక్టర్ తరుణ్, పీహెచ్ఎన్ స్వరూపారాణి, లయన్స్ క్లబ్ డాక్టర్ ప్రియదర్శిని, ఆశా వర్కర్లు చంద్రకళ, మానస, మంజుల, మహేశ్వరీ, నారాయణమ్మ, అమృత, మధు, లయన్స్ క్లబ్ సిబ్బంది పాల్గొన్నారు.

బడంగ్‌పేట్‌లో పోలియో చుక్కలు వేస్తున్న మేయర్ పారిజాతనర్సింహారెడ్డి

నిండైన జీవితానికి రెండు చుక్కలు

సైదాబాద్, మార్చి 3: ఐఎస్ సదన్ డివిజన్ సింగరేణి కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో ఆదివారం చిన్నారులకు ఐఎస్ సదన్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ స్వప్నసుందర్‌రెడ్డి పల్స్ పోలియో చుక్కలను వేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ అన్నపూర్ణ, ఐఎస్ సదన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మెట్టు భాస్కర్‌రెడ్డి, కార్తీక్, శివ తదితరులు పాల్గొన్నారు. సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ, ఆశ, ఆరోగ్యకర్తలు పాల్గొన్నారు.

పల్స్ పోలియో విజయవంతం

కందుకూరు, మార్చి 3: కందుకూరు మండల పరిధిలోని 35గ్రామ పంచాయతీలతో పాటు అనుబంధ గ్రామాల్లో వైద్య సిబ్బంది డాక్టర్ అనురాధ, పద్మావతి, సీఎచ్ఓ రవీందర్ పాల్గొని చుక్కలు వేశారు. మండలం లోని 4136 మంది పిల్లలకు గాను 3874మంది పిల్లలకు వేసినట్లు డాక్టర్ రాధిక, పద్మావతి తెలిపారు.

మన్సూరాబాద్..

మన్సూరాబాద్, మార్చి 3: మన్సూరాబాద్ డివిజన్ పరిధి సహారాస్టేట్స్‌కాలనీలోని సీనియర్ సిటిజన్స్ భవనంలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో సహారాస్టేట్స్ కాలనీ మెయింటెనెన్స్ కమిటీ మాజీ అధ్యక్షుడు సయ్యద్ జాని పోలియో నివారణ చుక్కలు వేశారు. కార్యక్రమంలో గంగదాసు కృష్ణారెడ్డి, రామన్నగౌడ్, శ్యాం, నర్సింహాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్కేపురంలో..

ఆర్కేపురం, మార్చి 3: ఐదేండ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించి వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేద్దామని సామాజిక సేవా నాయకుడు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్‌లో నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో పెద్దవూర సైదులు, రాజు నాయక్, ప్రేమ్‌నాయక్, వంగాల శ్రీకాంత్‌రెడ్డి, భాస్కర్, రవి, వాసుదేవుల నగేశ్ ఉన్నారు.

శాలివాహననగర్ పట్టణ ఆరోగ్యకేంద్రంలో పోలియో చుక్కలు వేస్తున్న మూసారాంబాగ్ కార్పొరేటర్ బి.భాగ్యలక్ష్మి, డాక్టర్ తరుణ్

అంబేద్కర్ చౌరస్తాలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ

సింగరేణికాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో పోలియో చుక్కలను వేస్తున్న సామ స్వప్నసుందర్‌రెడ్డి

సంక్షేమ సంఘాలు అభివృద్ధిలో భాగస్వామ్యమవ్వాలి

ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని కలిసిన ద్వారకానగర్‌కాలనీ అసోసియేషన్ నాయకులు

వనస్థలిపురం, మార్చి 3: కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాలు కీలక పాత్ర పోషించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్ ద్వారకా నగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతనంగా ఎన్నికయ్యింది. ఆదివారం ఎమ్మెల్యేను కలిసి సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధిలో రాజీ పడే ప్రసక్తి లేదన్నారు. ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపడతామన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు పాల్వాయి శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి కొల్లు నర్సింహారెడ్డి, కార్యదర్శి జక్క దామోదర్‌రెడ్డి, లిక్కి ఇంద్రారెడ్డి, గోలి విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకోవాలి

దాసర్లపల్లిలో ప్రభుత్వ పాఠశాలలో జరిగిన వార్షికోత్సవంలో ఇందిరమ్మ, నాయకులు, ఉపాధ్యాయులు, అధికారులు

కందుకూరు, మార్చి 3: విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు, తల్లి తండ్రులు శ్రద్ధ తీసుకోవాలని బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు, ఎంపీటీసీ తాండ్ర ఇందిరమ్మ తెలిపారు. మండల పరిధిలోని దాసర్లపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో గణేశ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షికోత్సవ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని కోరారు. చెడు వ్యసనాలకు లోనుకాకుండా సన్మార్గంలో పయనించాలని సూచించారు. విద్యార్థి దశ కీలకమైందని కందుకూరు పోలీస్ స్టేషన్ సీఐ మక్బూల్ జానీ చెప్పారు. అంతకుముందు విద్యార్థులు వివిధ సాంస్కృతి కార్యక్రమాలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో చండీ ఉపాసకులు రెవెల్లె రాజుశర్మ, మాజీ సర్పంచ్ బాలమని అశోక్, మాజీ ఉప సర్పంచ్ మంగదేవి బాల్‌రాజ్, మాజీ వార్డు సభ్యులు, యూత్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రనగర్‌లో పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న యశోద

పులిమామిడిలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు ప్రశాంతి..

చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న చిలుక ఉపేందర్‌రెడ్డి

జూనియర్, డిగ్రీ కళాశాల సమస్యలు పరిష్కరించాలి

ఆర్కేపురం, మార్చి 3: ఫీజు రీయింబర్స్‌మెంట్, మిడ్స్ ఆకుపెన్సీ సమస్యల గురించి ఆదివారం జూనియర్ కళాశాలల యాజమన్యాల సంఘం అధ్యక్షుడు గౌరీ సతీష్, డిగ్రీ కళాశాలల యాజమన్యాల అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి, వేదిరే సుదర్శన్‌రెడ్డిలు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉండడంతో కళాశాలలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సతీష్, బాలకృష్ణారెడ్డి, సుదర్శన్‌రెడ్డి

భూదాన్ భూముల విక్రయంపై చర్యలు తీసుకోవాలి

సైదాబాద్, మార్చి 3: తెలంగాణ సర్వోదయ మండల్ హైదరాబాద్ మహాసభ ఆదివారం ఐఎస్ సదన్ డివిజన్ సింగరేణికాలనీలో జరిగింది. కార్యక్రమానికి తెలంగాణ సర్వోదయ మండల్ అధ్యక్షుడు ఆర్.శంకర్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. మండల్ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఇండ్లు ఇవ్వటానికి భూదాన్‌బోర్డును ఏర్పాటు చేయగా, స్వార్థపరులు తమ సొంత ప్రయోజనాల కోసం భూములను అమ్ముకుంటున్నారని ఆరోపించారు. భూదాన్ బోర్డు భూములను విక్రయించిన వారిపై, అక్రమాలకు పాల్పడ్డ బాధ్యులపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం హైదరాబాద్ మహాసభ నూతన కమిటీ అధ్యక్షుడిగా రూప్‌సింగ్, ప్రధాన కార్యదర్శిగా షేక్ గౌస్, షేక్ మహమూద్, ఉపాధ్యక్షుడిగా మునీరుద్దీన్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ సర్వోదయ మండల్ ఉపాధ్యక్షుడు కృష్ణప్రసాద్, సీపీఐ నాయకులు రఘుపతినాయక్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా లయోలా స్కూల్ వార్షికోత్సవం

సాంస్కృతిక ప్రదర్శనలిచ్చిన చిన్నారులను అభినందిస్తున్న ప్రతినిధులు

వనస్థలిపురం, మార్చి 3: వనస్థలిపురంలోని లయోలా మాంటిస్సోరీ స్కూల్ వార్షికోత్సవం ఆదివారం అట్టహాసంగా నిర్వహించారు. విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి సందడి చేశారు. కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ రంగినేని వెంకట్రావు హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని, సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

కార్మికుల్లో చీలికలు తీసుకువచ్చేందుకు కుట్ర

ఆటోనగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఐటీయూ నేత తిరుపతయ్య

మన్సూరాబాద్, మార్చి 3: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల ప్రయోజనాలను, ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు పన్నుతున్న కుట్రలను తప్పికొట్టాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తిరుపతయ్య, కూరపాటి రమేశ్ అన్నారు. ఆదివారం ఆటోనగర్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరుపతయ్య, రమేశ్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ.. బీజేపీ పాలకవర్గం కార్మికవర్గ ప్రయోజనాలు దెబ్బతీస్తున్నారని తెలిపారు. కులం, మతం పేరుతో కార్మికుల్లో చీలికలు తీసుకువచ్చే కుట్రలకు బీజేపీ పాల్పడుతుందని హెచ్చరించారు. శ్రమే సంపదగా కార్మికులు శ్రమిస్తారని.. వారి కష్టానికి తగిన ఫలితం అందాలన్నారు. కార్మికవర్గాల శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకుండా కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం కొమ్ము కాస్తుందన్నారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, పేదరికం, ఆకలి మొదలైన కీలక అంశాలను ప్రజల దృష్టి నుంచి మరల్చడానికి ఆర్ఎస్ఎస్ నేతృత్వంలోని మతతత్వ శక్తులు కుయుక్తులు చేస్తునాయని హెచ్చరించారు. కార్మికుల హక్కులను కాపాడేందుకు సీఐటీయూ చేస్తున్న పోరాటానికి మద్దతు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు నర్సిరెడ్డి, సర్కిల్ కన్వీనర్లు ఎం.వీరయ్య, ఆలేటి ఎల్లయ్య, సీహెచ్ వెంకన్న, పి.రామస్వామి, సీహెచ్ కృష్ణయ్య, ఎం.లింగం, లింగస్వామి, శ్రీనివాస్, చైతన్య, కె.రాములు, యాదయ్య, ఎల్లయ్య, శ్రీనివాస్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

8న బ్యాడ్మింటన్ టోర్నమెంట్

హయత్‌నగర్, మార్చి 3: ఈనెల 8న మహా శివరాత్రిని పురస్కరించుకుని గజ్జి రాజమ్మ యాదగిరి యాదవ్ మెమోరియల్ ఆధ్వర్యంలో షెటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గజ్జి నర్సింహాయాదవ్, కె.రాజారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను ఈనెల 8, 9వ తేదీల్లో రాత్రిళ్లు హయత్‌నగర్ ఓల్డ్ రోడ్డులోని ఎస్‌వీఎస్ బ్యాడ్మింటన్ అకాడమీ నందు నిర్వహిస్తున్నామన్నారు. ఎంట్రీ ఫీజు రూ.800లు చెల్లించాలని పేర్కొన్నారు. పోటీలకు హాజరయ్యే వారు ఈనెల 7 వరకు తమ పేర్లను నమోదుచేసుకోవాలని, పేమెంట్‌ను కౌషిక్ రూ.99596 47689లో పంపించాలని, పూర్తి వివరాల కోసం కె.రాజారావు సెల్: 97045 41579, ఎన్.యాదవ్ 98499 56055 బ్యాడ్మింటన్ అకాడమీ నందు సంప్రదించాలని కోరారు.

హనుమాన్ ఆలయ పరిరక్షణకు నిరసన దీక్ష రేపు

సైదాబాద్, మార్చి 3: సైదాబాద్ పురాతన హనుమాన్ దేవాలయం పైభాగం నుంచి ఏర్పాటు చేస్తున్న స్టీల్ బ్రిడ్జి నిర్మాణానికి వ్యతిరేకంగా మంగళవారం ఆలయం వద్ద నిరసన దీక్ష చేపడుతున్నట్లు బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. చంచల్‌గూడ చౌరస్తానుంచి సంతోష్‌నగర్ వరకు ఏర్పాటు చేస్తున్న స్టీల్ బ్రిడ్జి అలైన్‌మెంట్‌ను మార్చాలని జీహెచ్ఎంసీ కమిషనర్, ప్రాజెక్టు అధికారులకు ఎన్నిమార్లు విన్నవించినా పట్టించుకోవటంలేదని ఆరోపించారు. ఆలయానికి ఆపచారం, భక్తుల మనోభావాలకు దెబ్బతినకుండా ఆలయ పరిరక్షణ కోసం హైదబాద్ జిల్లా పాతబస్తీలోని అన్ని ప్రాంతాల నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, హిందువులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యమిస్తామని ఆయన పేర్కొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి

విజయపురికాలనీ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

ఆర్కేపురం, మార్చి 3: ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గ ప్రజల సహకారంతో మహేశ్వరం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం సరూర్‌నగర్ డివిజన్ విజయపురికాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాలనీ భవనంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ.. సరూర్‌నగర్ డివిజన్‌లో ఎన్నో సమస్యలను పరిష్కరించామని, మరిన్ని సమస్యలు పరిష్కరించాల్సి ఉందన్నారు. జనాభా అవసరాలకనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పట్టణాల రూపురేఖలను మార్చి ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు తీసుకొచ్చామని చెప్పారు. తనమీద నమ్మకంతో తననను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి కాలనీ అభివృద్ధే లక్ష్యంగా ముస్ముందుకు వెళ్తామని చెప్పారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామన్నారు. అవసరం ఉన్న ప్రతికాలనీలో అభివృద్ధి పనులు చేపడుతామని చెప్పారు. అభివృద్ధి విషయంలో రాజీ పడేప్రసక్తిలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు అంటూ ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చి కల్లబొల్లిమాటలు చెప్పి పబం గడుపుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుబడుతుందని విమర్శించారు.

ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన కాలనీవాసులు

ఉద్యోగం సాధించిన మహిళకు సత్కారం

అర్ఫాను సన్మానిస్తున్న నర్సింహ

కందుకూరు. మార్చి 3: మండల పరిధిలోని నేదునూరు గ్రామానికి చెందిన మహమ్మద్ అర్ఫా ఇటీవల వెల్లడైన గురుకుల పరీక్షల్లో ఏకంగా నాలుగు ఉద్యోగాలకు ఎంపిక య్యారు. విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర ఎస్సీ కమిషన్ మాజీ సభ్యుడు చిలకమర్రి నర్సింహ ఆమె నివాసానికి వెళ్లి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సల్మాన్. డైరెక్టర్ అశోక్. శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం

కీసరగుట్ట గురుకుల పాఠశాలలో పూర్వ విద్యార్థులు

కీసర, మార్చి 3: కీసరగుట్ట గురుకుల పాఠశాలలో 1998-1999 పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో నాటి, నేటి ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులను సత్కరించారు. బెంచీలు, టేబుల్స్, టీచర్స్ చైర్స్ సుమారు 20 సెట్లు, 600 ఎగ్జామ్ ప్యాడ్స్‌ను పూర్వ విద్యార్థులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కీసరగుట్ట ప్రిన్సిపాల్ అంజన్నరెడ్డి, అప్పటి ఉపాధ్యాయులు కె. నాగేశ్వర్‌రావు, పి. నర్సింహచారి, మురళీధర్, భీష్మాచారి, లక్ష్మణచారి, శివరాంరెడ్డి, సుబ్బారావు, వసంత, రవీందర్‌రెడ్డి, సుమతి, అప్పటి ప్రిన్సిపాల్ సీవీవీ ప్రసాద్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జర్నలిస్టు శంకర్‌ను పరామర్శించిన డాక్టర్ బీఎన్‌రావు

మన్సూరాబాద్, మార్చి 3: గుర్తు తెలియని వ్యక్తులు జరిపిన దాడిలో గాయపడిన జర్నలిస్టు శంకర్‌ను ప్రముఖ డాక్టర్ బీఎన్ రావు పరామర్శించారు. రంగారెడ్డి జిల్లా తుర్కయంజాలలో ఉంటున్న శంకర్‌పై ఫిబ్రవరి 22న తన కార్యాలయం నుంచి ఇంటికి వెళ్తుండగా కొందరు వ్యక్తులు ఆయనపై దాడి చేసి గాయపరిచిన విషయం తెలిసిందే. ప్రస్తుతం తుర్కయంజాలలోని తన నివాసంలో శంకర్ విశ్రాంతి తీసుకుంటున్నాడు. కాగా డాక్టర్ బీఎన్‌రావు ఆదివారం శంకర్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి దాడి జరిగిన తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని అభిలాషించారు.

ఉచిత దంతవైద్య శిబిరం ప్రారంభం

హెల్త్ క్యాంప్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల

చాదర్‌ఘాట్, మార్చి 3: ఉచిత హెల్త్ క్యాంప్‌లు పేదలకు ఎంతో ఉపయోగపడుతాయని మలకపేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. ఆదివారం ఆజంపురా డివిజన్‌లోని జట్‌పట్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన ఉచిత దంతవైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే అహ్మద్ బలాల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉచిత హెల్త్ క్యాంప్‌లను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఎంఐఎం నాయకడు షేక్ మొహియద్దీన్ అబ్రార్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పెండ్లికి చేయూతనిద్దాం..

ఆర్కేపురం, మార్చి 3: దివ్యాంగుల పెండ్లిళ్లకు చేయూతనిద్దామని జగిని ఫర్నీచర్ నిర్వాహకుడు జగిని శ్రీనివాస్‌గుప్త అన్నారు. ఆదివారం ఆర్య ఈవెంట్ భవనంలో నాగిళ్ల అనిల్ కుమార్‌గుప్త, అరుణ దంపతుల ఆధ్వర్యంలో దివ్యాంగ జంట ప్రవళిక, రమేశ్‌గౌడ్‌కు పుస్తె, మట్టెలు అందజేసి ఉచిత వివాహం జరిపించారు. ఇప్పటికి 40 మంది పేద జంటలకు ఉచితంగా పెండ్లి జరిపించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి, ఎడవల్లి బాలరాజ్ పాల్గొన్నారు.

దివ్యాంగుల వివాహానికి హాజరైన శ్రీనివాస్‌గుప్తా తదితరులు